క్లుప్తంగా

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేస్తున్న ప్రసాద్‌రెడ్డి

కాశినాయన : మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలోని 1 నుంచి 5వ తరగతి వరకు చదివే 100 మంది విద్యార్థులకు ఫౌండేషన్‌ ఫర్‌ చిల్డ్రన్‌ ఇన్‌ నీడ్‌ సంస్థ వ్యవస్థాపకుడు చిత్తాతోమాస్‌రెడ్డి, డాక్టర్‌ గీతల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి ఎల్‌.ప్రసాద్‌రెడ్డి మంగళవారం 300 నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రబాబు, దాదాపీర్‌, వాకాచంద్రశేఖర్‌, జ్యోతిమహేష్‌, పరిమళజ్యోతి, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ఈయూ లక్ష్యం



ఈయూ జెండాను ఆవిష్కరిస్తున్న బోసుబాబు

బద్వేలు అర్బన్‌ : ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ఏపీపీటీడీ ఎంప్లాయిస్‌ యూనియన్‌ లక్ష్యమని ఆ యూనియన్‌ జిల్లా అధ్యక్షుడు బోసుబాబు పేర్కొన్నారు. ఎంప్లాయిస్‌ యూనియన్‌ 72వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం డిపో ఆవరణలో ఈయూ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్‌ యూనియన్‌ శాశ్వత గౌరవాధ్యక్షుడు ఐ.ఎం.రావు, డిపో కార్యదర్శి బి.పి.నరసింహులు, డిపో అధ్యక్షుడు ఎస్‌.కొండయ్య, ఉపాధ్యక్షుడు ఎం.ఎస్‌.మణ్యం, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెండో రోజుకు అంగన్‌వాడీల ధర్నా



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రొద్దుటూరు : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ అసోసియేషన్‌(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక ఐసీడీఎస్‌ అర్బన్‌ ప్రాజెక్టు వద్ద రెండో రోజు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్‌ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్‌.మంజుల, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్‌.నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ అర్బన్‌ ప్రాజెక్టులో అంగన్‌వాడీ కేంద్రాల విలీన విధానం సక్రమంగా లేదన్నారు. దీని వల్ల కొంత మందికి మేలు, మరికొంత మందికి నష్టం జరుగుతోందని చెప్పారు.

మెరుగైన విద్యుత్‌ అందించడమే లక్ష్యం

దువ్వూరు : వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ అందించడమే లక్ష్యమని జిల్లా ఏపీఎస్‌పీడీసీఎల్‌ ఎస్‌ఈ ఎస్‌.రమణ అన్నారు. దువ్వూరులోని 33/11 విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దువ్వూరు మండలంలో విద్యుత్‌ అంతరాయాలు అధికంగా ఉన్నాయన్నారు. వీటిని జీరో చేసేందుకు కావాల్సిన మరమ్మతులు పూర్తి చేసి వినియోగదారులకు నిరంతరం విద్యుత్‌ అందిస్తామని చెప్పారు. అనంతరం ఎస్‌ఈ దువ్వూరులోని ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు ఎస్‌ఈని కలసి సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లను అందించాలని కోరగా.. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి త్వరలో అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ జీవీ రామిరెడ్డి, డీఈఈలు శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం, ఏఈ వీరారెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టండి



మాట్లాడుతున్న శివప్రసాద్‌రెడ్డి

గోపవరం : వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్‌ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టిపెట్టాలని రాష్ట్ర ఉద్యానశాఖ సలహా మండలి చైర్మన్‌ పుత్తాశివప్రసాద్‌రెడ్డి సూచించారు. మంగళవారం బద్వేలు ఏడీఏ కార్యాలయంలో డివిజన్‌ పరిధిలోని సిద్దవటం, అట్లూరు, గోపవరం, బద్వేలు మండలాల వ్యవసాయాధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడకపోవడంతో ఖరీఫ్‌ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ, ఏఓ అరవిందనాయక్‌, సిబ్బంది సలహా మండలి చైర్మన్‌ శివప్రసాద్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు సత్వర సేవలు

ప్రొద్దుటూరు : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రోజూ ప్రజలు వందల సంఖ్యలో వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటుండగా సత్వరం వారికి అధికారులు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వరరెడ్డినగర్‌ సచివాలయం-1లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్‌ మోపూరి ప్రశాంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీతోపాటు ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల పరిధిలో 15 రోజుల్లో వేలాది సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న వెంటనే రూపాయి ఖర్చు లేకుండా అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పరిశీలించి సర్టిఫికెట్లు ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌ యాదవ్‌, ఎంపీటీసీలు బాలగుర్రమ్మ వెంకటేష్‌, పల్లా లక్ష్మీదేవి, మహబూబ్‌బాషా, సుభాష్‌ చంద్రబోస్‌, ఉపసర్పంచ్‌ కృష్ణారెడ్డి, తహసీల్దార్‌ నజీర్‌ అహ్మద్‌, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అందరి సంక్షేమం కోరే సీఎం జగన్‌కు అండగా నిలుద్దాం

ఖాజీపేట : పార్టీలు, కులాలకు అతీతంగా అందరి సంక్షేమం కోరుకునే సీఎం జగన్‌కు అందరం అండగా నిలుద్దాం అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం ఖాజీపేట సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకే 9 రకాల సర్టిఫికెట్లు అందిస్తున్నారని అన్నారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ ఫలాలు అందాలంటే జన్మభూమి కమిటీల ద్వారా అనేక ఇబ్బందులు ఎదురయ్యేవన్నారు. ఇప్పుడు అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నవారికి పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం రైతులు, వ్యవసాయ సిబ్బంది సీఎం జగన్‌ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అబుబకర్‌ సిద్దిక్‌, ఏపీఎంఐపీ డైరెక్టర్‌ గంగాధర్‌రెడ్డి, జిల్లా పరిషత్‌ కోఆప్షన్‌ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, సర్పంచ్‌ యన్నం రాజెమ్మ, ఖాజీపేట మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌ మురళీమోహన్‌రెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్‌ శ్రీమన్‌ నారాయణరెడ్డి, ఖాజీపేట ఉప మండలాధ్యక్షుడు చంద్రభాస్కర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్‌ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : సర్టిఫికెట్‌ అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, సర్పంచ్‌ ప్రశాంతి



ఖాజీపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరులో..

దువ్వూరు : మండల పరిధిలోని నీలాపురం గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ రామయ్య, ఎంపీటీసీ మంచాల రాజగోపాల్‌ రెడ్డి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, మండల సూపరింటెండెంట్‌ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాపాడులో..

చాపాడు: మండల పరిధిలోని చియ్యపాడులో మంగళవారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి పలు రకాలైన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ సుభాని, గ్రామ సర్పంచ్‌ శివప్రసాద్‌, ఎంపీటీసీ బాలనరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు టీవీ రమణారెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేడు లక్ష్మీపేటలో జగనన్న సురక్ష గ్రామసభ

మండలంలోని లక్ష్మీపేట గ్రామ సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ రాధాకృష్ణవేణి తెలిపారు. బుధవారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ సభ నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకురావొచ్చని తెలిపారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బద్వేలు అర్బన్‌ : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు వీలవుతోందని మున్సిపల్‌ చైర్మన్‌ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అశోక్‌నగర్‌ సచివాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్‌ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ ఆర్‌.వి.సాయిక్రిష్ణ, మున్సిపాలిటీ కన్వీనర్‌ యద్దారెడ్డి, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ పుత్తాలక్ష్మీదేవిశ్రీరాములు, వార్డు ఇన్‌చార్జి చెన్నకృష్ణారెడ్డి, మున్సిపల్‌ కమిషనర్‌ కె.వి.కృష్ణారెడ్డి, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉచితంగా సర్టిఫికెట్లు ఇచ్చేందుకే..

పోరుమామిళ్ల : ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, జనన, మరణ, భూహక్కు తదితర ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్‌, మండల ఉపాధ్యక్షుడు సి.యం బాషా అన్నారు. మంగళవారం పోరుమామిళ్ల -3 సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష సభలో వారు 272 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మరో ఉపాధ్యక్షుడు చెన్ను రాజశేఖర్‌, ఎంపీటీసీ ఇస్సాక్‌, ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్‌, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌, డీటీ సంజీవరెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాశినాయనలో..

మండలంలోని నరసాపురం గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పోలమ్మ, ఎంపీడీఓ మైథిలి పాల్గొన్ని లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్‌ హనుమంతరెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాగభూషణం, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్‌, మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య ఆచారి, సర్పంచ్‌ చిన్నఖాజావలి, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో లబ్ధి

బి.కోడూరు : జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని ఎంపీపీ కోడూరు చెన్నమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పాయలకుంట్ల గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 138 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావీదు, సర్పంచ్‌ ఎం.నరసమ్మ, మాజీ వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌ యోగానందరెడ్డి, తహసీల్దారు విద్యాసాగర్‌, ఇన్‌చార్జి ఎంపీడీఓ రమణయ్య, పంచాయతీ కార్యదర్శి మాబురెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం: మండలంలోని పలుగురాళ్ళపల్లెలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు 55 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, తహసీల్దార్‌ సువర్ణదేవి, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, నాయకులు ఉపసర్పంచ్‌ బసిరెడ్డి దుగ్గిరెడ్డి, పాల్గొన్నారు.

గోపవరంలో..

గోపవరం : మండలంలోని టి.సండ్రపల్లె సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు 252 సర్టిఫికెట్లను పంపిణీ చేసినట్లు మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ హరినారాయణ, ఈఓపీఆర్‌డీ హసీనా, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌ మల్లికార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్‌ పుల్లయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌ రాధాకృష్ణారెడ్డి, అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



దువ్వూరు : దరఖాస్తు దారుడికి సర్టిఫికెట్‌ అందిస్తున్న ప్రజాప్రతినిధులు



బ్రహ్మంగారిమఠం: మహిళకు సర్టిఫికెట్లను అందిస్తున్న ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి



కాశినాయన : లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గోపవరం : టి.సండ్రపల్లెలో లబ్ధిదారురాలికి సర్టిఫికెట్‌ను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



బి.కోడూరు : లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



బద్వేలు అర్బన్‌ : లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలు అందజేస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌



పోరుమామిళ్ల : లబ్ధిదారులకు సర్టిఫికెట్‌ అందిస్తున్న నాయకులు

పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి ఆర్థికసాయం

మైదుకూరు : ఇటీవల దువ్వూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పంచాయతీ కార్యదర్శి బొట్ల పోల్‌ రాజు కుటుంబానికి మంగళవారం కలసపాడు మండల సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మైదుకూరు మండలం జీవీ సత్రం ఇందిరానగర్‌కు చెందిన పోల్‌ రాజు నాలుగు రోజుల కిందట దువ్వూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లె సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసేవారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రూ.2.60 లక్షలను పంచాయతీ రాజ్‌ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారుడు పి.నాగార్జునరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా పోల్‌ రాజు తండ్రి పుల్లయ్య దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్పీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ మహబూబ్‌బీ, ఈఓపీఆర్డీ మురారి, సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు పెంచలయ్య, నాగరాజు, శ్యామ్యూల్‌ డేనియల్‌, చెన్నకేశవరెడ్డి, మహేష్‌, సురేష్‌ పాల్గొన్నారు.



పోల్‌ రాజు తల్లిదండ్రులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న నాగార్జునరెడ్డి తదితరులు

గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ లబ్ధి

మైదుకూరు : రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మైదుకూరులోని 9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి గురించి ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించడానికి సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థను పెట్టి అర్హులను గుర్తించే పనిని వారికే అప్పగించారని అన్నారు. ఒక్క రూపాయి లంచంగా ఇవ్వకుండానే అర్హులందరికీ పింఛన్లు, ఇళ్లు మంజూరు అవుతున్నాయని వివరించారు.

సమస్యలపై స్పందన

పట్టణంలోని 9వ వార్డు పరిధిలో బాలాజీనగర్‌ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రజా సమస్యలపై స్పందించారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లతో పాటు విద్యుత్‌ స్తంభాల ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ మాచనూరు చంద్ర, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ శ్రీమన్నారాయణరెడ్డి, సింగిల్‌ విండో చైర్మన్‌ మూలె సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, మండల కన్వీనర్‌ గల్లా నరసింహారెడ్డి, వైస్‌ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్లు షరీఫ్‌, భరత్‌ కుమార్‌రెడ్డి, కోఆప్షన్‌ సభ్యులు దండు సుబ్బయ్య, ట్రాక్టర్‌ గౌస్‌, కందనూరు షరీఫ్‌, ఆస్పత్రి సలహా కమిటీ సభ్యుడు నరసింహులు, కూశెట్టి రాయుడు, భూమిరెడ్డి సుబ్బరాయుడు, కౌన్సిలర్‌ వెంకటసుబ్బన్న, సర్పంచ్‌ కొండా భాస్కర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు ఖాదర్‌, సన్నా శ్రీనురావు, జమాల్‌, మహిళా విభాగం అధ్యక్షురాలు కిరణ్మయి, రవి, మున్సిపల్‌ కమిషనర్‌ వై.రంగస్వామి, ఏఈ నిరంజన్‌ రెడ్డి, హౌసింగ్‌ ఏఈ బ్రహ్మానందరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

జనాభా నియంత్రణ సమష్టి బాధ్యత



బద్వేలు అర్బన్‌ : పీహెచ్‌సీలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



పోరుమామిళ్ల : టేకూరుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



రాజుపాళెం: కొర్రపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యురాలు నిఖిల, తదితరులు



ప్రొద్దుటూరు : ర్యాలీ నిర్వహిస్తున్న కామనూరు పీహెచ్‌సీ డాక్టర్‌ హనీఫ్‌బాబా, సిబ్బంది

బద్వేలు అర్బన్‌ : జనాభా నియంత్రణకు ప్రతిఒక్కరూ సమష్టిగా బాధ్యత తీసుకోవాలని తొట్టిగారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్‌ జోత్స్నస్వర్ణలత, డాక్టర్‌ వినయ్‌కుమార్‌ అన్నారు. జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో హెల్త్‌ ఎడ్యుకేటర్‌ వెంగయ్య, హెల్త్‌ సూపర్‌వైజర్‌ వెంకటమ్మ, పీహెచ్‌సీ సిబ్బంది, ఆయుష్‌ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కరు పాల్గొన్నారు.

కాశినాయనలో..

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని నరసాపురం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్‌ ప్రశాంతి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నిర్మల, పీహెచ్‌ఎన్‌ శారద, హెల్త్‌ సూపర్‌వైజర్లు బాలయ్య, హుస్సేనమ్మ, జెడ్పీ హైస్కూల్‌ పీఈటీ గురయ్య, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

సవాలుగా మారుతున్న జనాభా పెరుగుదల

పోరుమామిళ్ల : జనాభా పెరుగుదల ప్రపంచం ముందున్న సవాళ్లలో ఒకటని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ నరేష్‌, అర్థశాస్త్ర అధ్యాపకురాలు గుర్రమ్మ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జనాభా పెరుగుదల వల్ల తలెత్తే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా వైష్ణవి పాఠశాల విద్యార్థులు కరస్పాండెంట్‌ రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

టేకూరుపేటలో వైద్య సిబ్బంది ర్యాలీ

టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య సిబ్బంది డాక్టర్‌ మేరీ ఎలీషా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు జనాభా నియంత్రణ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్‌ శ్రీవిద్య, సీహెచ్‌ఓ నిర్మల, ఆరోగ్యవిద్యాధికారి సాధు వెంకటేశ్వర్లు, పీహెచ్‌ఎన్‌ సుకన్య, సూపర్‌వైజర్‌ నాగమ్మ, ఫీల్డ్‌ సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రాజుపాళెంలో..

రాజుపాళెం : ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించాలని పీహెచ్‌సీ వైద్యురాలు నిఖిల అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని కొర్రపాడులో విద్యార్థులతో వైద్యురాలు నిఖిల, అలాగే రాజుపాళెంలోని పీహెచ్‌సీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారంతా ఆపరేషన్లు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పార్వతమ్మ, ఎంపీహెచ్‌ఈఓ శివశంకర్‌ రెడ్డి, పీహెచ్‌ఎన్‌ విమలమ్మ, ఫార్మసిస్ట్‌ ప్రకాష్‌, సూపర్‌వైజర్‌ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

కాశినాయనలో..

కాశినాయన : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని నరసాపురం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్‌ ప్రశాంతి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నిర్మల, పీహెచ్‌ఎన్‌ శారద, హెల్త్‌ సూపర్‌వైజర్లు బాలయ్య, హుస్సేనమ్మ, జెడ్పీ హైస్కూల్‌ పీఈటీ గురయ్య పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో..

ప్రొద్దుటూరు క్రైం : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ర్యాలీలో కామనూరు పీహెచ్‌సీ వైద్యుడు హనీఫ్‌బాబా, మెడికల్‌ ఆఫీసర్‌ శ్రీనివాస్‌, డీపీఎంఓ శ్రీను, సీహెచ్‌ఓ కృష్ణమ్మ, హెచ్‌ఈ శోభారాణి, సూపర్‌వైజర్లు బీపీ వరప్రసాద్‌, చంద్రకళ, ఫార్మసిస్టు శ్రీధర్‌ పాల్గొన్నారు. సిర్డ్‌ సొసైటీ ఆధ్వర్యంలో వైఎంఆర్‌ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వైద్యాధికారి సునీల్‌ కుమార్‌ కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిర్డ్‌సొసైటీ అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, సభ్యులు చంద్రఓబుళరెడ్డి, నరసింహారెడ్డి, అల్లాబకాష్‌, రమణమ్మ, యూహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం : జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర డాక్టర్‌ మల్లేష్‌ ఆధర్యంలో బి.మఠం పురవీధుల్లో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్‌ ఎస్‌ పుష్పరాజు, హెల్త్‌అసిస్టెంట్లు వెంకటసుబ్బయ్య, మాధవనాయుడు, ల్యాబ్‌ టెక్నీషియన్‌ రమణ,ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

దువ్వూరులో..

దువ్వూరు : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సురేష్‌బాబు, సమీర ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం నుంచి దువ్వూరు సెంటర్‌ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణతోనే దేశాభివృద్ధి

బి.కోడూరు : జనాభా నియంత్రణతోనే దేశం అభివృద్ధి చెందుతుందని మండల వైద్యాధికారి డాక్టర్‌ వినీత్‌ కుమమార్‌రాజు అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బి.కోడూరులో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బందితో గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్‌ ఆఫీసర్‌ నాగమణి, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు జాన్‌విలియం, విజయలక్ష్మి, ఫార్మసిస్టు వెంకటేశ్వర్లు, ల్యాబ్‌ టెక్నీషియన్‌ చంద్రశేఖర్‌, స్టాఫ్‌నర్సులు వేదవతి, విజయలక్ష్మి, సునీత, హెల్త్‌ అసిస్టెంట్‌ రామతీర్థం , ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



దువ్వూరులో..



బి.కోడూరులో..

నేడు రాజుపాలెంలో జగనన్న సురక్ష

కలసపాడు : మండలంలోని రాజుపాళెం గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహబూబ్‌బీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన వారికి అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తామన్నారు.

వీఏఏపై విచారించి చర్యలు చేపడతాం

కలసపాడు : మండలంలోని లింగారెడ్డిపల్లె రైతుభరోసా కేంద్రంలో పనిచేస్తున్న వీఏఏ పి.ఉమామహేశ్వరిపై విచారించి చర్యలు చేపడతామమని వ్యవసాయాధికారి జాకీర్‌షరీఫ్‌ తెలిపారు.లింగారెడ్డిపల్లె వీఏఏ లింగారెడ్డిపల్లె, ముద్దిరెడ్డిపల్లె గ్రామాల్లో తమ బంధువులకు క్రాప్‌ ఇన్సూరెన్స్‌ చేసి ఇన్‌పుట్‌ సబ్సిడీ పడే విధంగా చేయడంతో మిగతా రైతులు రైతుభరోసా కేంద్రాన్ని ముట్టడించి ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల ఏడీఏ మురళీధర్‌రెడ్డి, ఏఓ జాకీర్‌షరీఫ్‌ రైతుభరోసా కేంద్రానికి చేరుకుని రైతులను విచారించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వీఏఏ తన బంధువులకు అందజేస్తూ తమకు అందించకుండా అన్యాయం చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. వీఏఏ ఆర్బీకేకు రాకుండా తాళాలు వేశారు. అధికారులు కలుగజేసుకుని వీఏఏపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

రేపు కో ఆప్షన్‌ సభ్యుడి ఎన్నిక

బ్రహ్మంగారిమఠం : మండల పరిషత్‌ కో ఆప్షన్‌ సభ్యుడు పుల్లయ్య(ఎస్సీ) అనారోగ్యంతో మృతి చెందడంతో ఖాళీ అయిన కోఆప్షన్‌ సభ్యత్వాన్ని భర్తీ చేయాలని ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురువారం మండల ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు ఎంపీడీవో వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు జరిగే సమావేశంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీలు మైనార్టీకి చెందిన వారిని కోఆప్షన్‌ సభ్యుడిగా ఎన్నుకోనున్నట్లు చెప్పారు. మైనార్టీలు అదే రోజు ఉదయం 10 గంటలకు నామినేషన్‌ వేసిన అనంతరం ఎంపిక కార్యక్రమం ఉంటుందన్నారు. తప్పకుండా ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కావాలని కోరారు.